క్లుప్తంగా

16న సంక్రాంతి సంబరాలు

వినుకొండ(నూజెండ్ల): పట్టణంలోని 32వ వార్డు కౌన్సిలర్ వాసిరెడ్డి లింగమూర్తి ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీ గురువారం మధ్యాహ్నం 1గంటకు కారంపూడి రోడ్డులోని పద్మావతి నగర్‌లో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలను శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ గోనుగుంట్ల లీలావతి ప్రారంభిస్తారని తెలిపారు. గెలుపొందిన వారికి బహుతులు అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులు పాల్గొంటారని తెలిపారు.

సంక్రాంతి ఆటలు, ముగ్గుల పోటీలు



వినుకొండ (నూజెండ్ల): సంక్రాంతి సంబరాల్లో భాగంగా వినుకొండ మండలంలోని జాలలపాలెం గ్రామంలో అదే గ్రామానికి చెందిన వంకాయలపాటి రామకృష్ణ, నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 75 మంది మహిళలు పాల్గొన్నారు. అదేవిధంగా పురుషులకు స్లో రైడింగ్ బండ్ల పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఒంగవోలు ప్రకాష్, కొల్లి వెంకటేశ్వర్లు, కొల్లి సుబ్బారావు, బందారు మున్నెయ్య, గొట్టం గోవింద రాజులు, శ్రీనివాసరావు, కె.వెంకటేశ్వర్లు, విజయరాజు పాపారావు తదితరులు పాల్గొన్నారు.

రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయాలి

శావల్యాపురం: ధాన్యం ఆన్‌లైన్‌లో కొనుగోలు సమస్య ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని రైతాంగం పోరాట కమిటీ నాయకుడు ముంద్రు హనుమంతరావు సోమవారం ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పల్నాడు జిల్లా రైతుల వద్ద ధాన్యం నిల్వలు పెద్ద ఎత్తున ఉన్నాయని సత్వరమే ఆన్‌లైన్ అమ్మకం ప్రక్రియను ప్రారంభించి రైతులకు న్యాయం చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి మురళితో చరవాణిలో మాట్లాడారు. కేవలం ఇప్పటి వరకు జిల్లాలో 5 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. రైతుల దగ్గర ఉన్నా ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారిని కోరారు. ఈ విషయమై జిల్లా వ్యవసాయ అధికారి మురళి ప్రభుత్వ నిబంధనలు మేరకు జిల్లా సంయుక్త కలెక్టరు దృష్టికి తీసుకొని వెళ్లటం జరిగిందని సాధ్యమైనంత త్వరగా ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు రైతులు నుంచి ధాన్యం కొనుగోలు చేస్తామని వివరించారన్నారు.

శావల్యాపురంలో క్రికెట్ పోటీలు



శావల్యాపురం: సంక్రాంతి పర్వదినం సందర్భంగా స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల్లో గ్రామస్థాయిలో క్రికెట్ టోర్నమెంటు పోటీలు నిర్వహించినట్లు కాకతీయ యూత్ కమిటీ ప్రతినిధి చెరుకూరి బాలకృష్ణ సోమవారం తెలిపారు. ఈసందర్భంగా ఎస్సై లేళ్ళ లోకేశ్వరరావు పోటీలను ప్రారంభించి మాట్లాడుతూ క్రీడాలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధృఢత్వాన్ని ఇస్తాయన్నారు. మూడు రోజుల పాటు పోటీలు జరుగుతాయని 15 టీమ్స్ పోటీల్లో పాల్గొనటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

అంటరానితనంపై మహాకవి పోరాటం అపారం



వినుకొండ(నూజెండ్ల): పట్టణంలోని సురేష్‌మహల్ సెంటర్ నందు జరిగిన విద్యావంతుల వేదిక సభలో ఉస్మానియా యూనివర్శిటీ ప్రొఫెసర్ సి.ఖాశీం మాట్లాడుతూ అంటరానితనం అణిచివేతలపైన మహాకవి గుర్రం జాషువా తన పద్య కవిత్వం ద్వారా సాగించిన పోరాటం ఆయన జీవితాంతం వరకు కొనసాగింది. వెంటనే అప్పటి నుంచి ప్రజా గాయకుడు గద్దర్ తనదైన శైలిలో జాషువా అందించిన కర్తవ్యాన్ని నిర్వర్తించే క్రమంలో పాట రూపాన్ని ఎంచుకొని తన జీవితం ముగిసే అంతవరకు బాధ్యతగా ప్రజల మధ్యన ఉండి ప్రజాచైతన్య కోసం దళితుల ఆదివాసీల హక్కుల కోసం తన గొంతును ప్రయోగించారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన, న్యాయవాది పీజే లూకా, కోల నవజ్యోతి, కూచి రామాంజనేయులు, సీహెచ్‌ఎల్ఎన్. మూర్తి, రిటైర్డ్ ఎయిమ్స్ ప్రొఫెసర్ డాక్టర్ కె.విజయ్‌కుమార్, ప్రగతిశీల మహిళా సమైక్య జాతీయ కన్వీనర్ సంధ్య పాల్గొన్నారు.

భోగ భాగ్యాలనివ్వాలి!

- వాడవాడలా భోగి పర్వదిన వేడుకలు
- ఆనందించి ఆస్వాదించిన చిన్నా-పెద్దా



శావల్యాపురంలో భోగి మంటల నడుమ వేడుకలు

శావల్యాపురం: మండలంలోని అన్నీ గ్రామాల్లో భోగి పండుగ వేడుకలు ప్రజలు సంస్కృతి సంప్రదాయాలు నడుమ వైభవంగా సోమవారం ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారు జాము నుంచి భోగి మంటలు, రంగు రంగుల ముగ్గుల భోగి మంటలతో నూతన వస్త్రాలు ధరించి ప్రతిఒక్కరు సుఖ సంతోషాలు తమ ఆనందాన్ని పంచుకున్నారు. భోగి పండుగ విశిష్టతకు అనుగుణంగా ప్రజలందరూ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శావల్యాపురంలో ఆర్యవైశ్య వీధిలో యువతీ యువకులు ఉల్లాసంగా ఉత్సాహంగా భోగి మంటలు నడుమ సంబరాలు నృత్యాలతో చేసి పలువురును ఆకట్టుకున్నారు.

యడ్లపాడులో...

యడ్లపాడు: మండలంలోని పలు గ్రామాల్లో భోగి పండుగ వేడుకలు జరిగాయి. వేకువ జామునే గ్రామ కూడళ్లలో యువత చిన్నా రులు భోగి మంటలు పోటీపడి వెలిగించారు. ఇళ్ల ముంగిట మహిళలు ముగ్గులువేసి గొబ్బెమ్మలతో అలంకరణ చేశారు. చిన్నారులకు భోగి పండ్ల స్నానం చేయించి ఆశీర్వదించారు. అనంతరం ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు.

నాదెండ్ల మండలంలో...

నాదెండ్ల: మండలంలో సంక్రాంతిని పురస్కరించుకుని భోగి మంటలు వైభవంగా నిర్వహించారు. ఉదయాన్ని భోగి మంటలు వేసి రంగవల్లులతో తీర్చిదిద్దారు. చిన్నారులకు భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు. ఆలయాల్లో పూజల్లో పాల్గొన్నారు. గణపవరం శ్రీకోదండ రామాలయంలో గోదాదేవి రంగనాథస్వామి కల్యాణ వేడుకలు వైభవంగా నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మన్, ఆలయ కమిటీ చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు దంపతులు పీటలపై కూర్చొని తలంబ్రాలు పోశారు. అర్చకులు అనిల్ కుమార్ శర్మ, ఉమామహేశ్వరశర్మలు గోత్రనామాలతో పూజలు చేసి తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. గోదాదేవికి ఇష్టమైన కదంబం, జొన్నలు, పెసలు, నెయ్యితో తయారు చేసిన పులగం పంపిణీ చేశారు. సాతులూరి లోని రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయం, గణపవరం రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో స్వామివార్లకు గ్రామోత్సవం నిర్వహించారు.

భోగి మంటల్లో విద్యుత్ బిల్లులు దహనం

నరసరావుపేట రూరల్: విద్యుత్ బిల్లులను భోగి మంటల్లో దగ్ధం చేసి సీపీఎం నాయకులు మండలంలోని పాలపాడులో నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా సీపీఎం నాయకులు సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. సర్‌చార్జీల పేరుతో విద్యుత్ వినియోగదారులపై అదనపు భారం మోయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. విద్యుత్ చార్జీలు పెంచబోమని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇప్పుడు సర్‌చార్జీలను విధించడం సరికాదాన్నారు. పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేశారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పెద్దిరాజు, గ్రామ శాఖ కార్యదర్శి కొమ్ముల నాగేశ్వరరావు, అనిల్, కోటయ్య, భాస్కర్ పాల్గొన్నారు.



భోగి మంట వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

శావల్యాపురం: సీపీఎం సారథ్యంలో మండలంలోని వేల్పూరు గ్రామం కళామందిర్ సెంటరులో కరెంటు ట్రూ అప్ చార్జీలను రద్దు చేయాలని కోరుతూ భోగి మంటల్లో విద్యుత్ బిల్లులను దహనం చేసిన కార్యక్రమం చేపట్టినట్లు మండల కార్యదర్శి కనగాల వెంకట రామ మోహన్‌చందు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సర్దుబాటు చార్జీల పేరుతో వినియోగదారులపై భారం మోపటం ఉపసహరించుకోవాలన్నారు. విద్యుత్ స్మార్ట్ మీటర్ల అమర్చే విధానాన్ని వ్యతిరేకించారు. సీపీఎం నాయకులు బోయపాటి వెంకట రాయుడు, సూరబత్తిని గోవిందరాజులు పాల్గొన్నారు.

భగభగ భోగిమంటలే...

నరసరావుపేట: జిల్లా ప్రజలు భోగి పండుగను సంప్రదాయ బద్ధంగా సోమవారం నిర్వహించుకున్నారు. తెల్లవారుఝామునే తమ ఇళ్ల, దుకాణాల ముందు రోడ్డుపై చెక్కలు, అట్టపెట్టెలు, ఎండుగడ్డి, ఇళ్లలోని ఇతర వృధా వస్తువులను కుప్పగా పోసి దాని చుట్టూ పసుపు నీరు చల్లి నిప్పంటించారు. జిల్లా కేంద్రమైన నరసరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు ప్రకాష్‌నగర్‌లోని తన గృహ సమీపంలో నాయకులు ఏర్పాటుచేసిన భోగి కార్యక్రమానికి తన కుటుంబ సభ్యులతో కలిసి హాజరయ్యారు. అందరూ చేతులు కలిపి భోగి మంట చుట్టూ నృత్యం చేశారు.

రొంపిచర్లలో...



రొంపిచర్ల: మండల ప్రజలు భోగిపండుగను సోమవారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. తెల్లవారు జాము నుండే లోగిళ్ల ముందు వీధుల్లో భోగిమంటలు వేశారు. అనంతరం శుభ్ర పరిచి ముగ్గులు వేసి, గొబ్బెమ్మలను పెట్టారు. పులగ అన్నంతో ప్రసాదాలు చేశారు. ఒకరికొకరు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.



గణపవరంలో గోదాదేవి కల్యాణం నిర్వహిస్తున్న దంపతులు



భోగి సందర్భంగా ఇంటిముందు వేసిన ముగ్గు



పాలపాడులో భోగి మంటల్లో వేసి నిరసన తెలుపుతున్న నాయకులు



శావల్యాపురంలో విద్యుత్ బిల్లులను దహనం చేస్తున్న నాయకులు

తెప్పోత్సవానికి ఏర్పాట్లు సిద్ధం

యడ్లపాడు: సంక్రాంతి పర్వదినాన మండలంలోని రెండు గ్రామాల్లో తెప్పోత్సవం వైభవంగా నిర్వహిస్తారు. ఈ తెప్పోత్సవాన్ని వీక్షించేందుకు గ్రామస్తులతో పాటు సుదూర ప్రాంతాల నుంచి భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలి వస్తుంటారు. ఏటా క్రమం తప్పకుండా మండలంలోని లింగారావుపాలెం, జాలాది గ్రామాల్లో ఈ తెప్పోత్సవం ఘనంగా నిర్వహిస్తారు. లింగారావుపాలెం గ్రామం నడిబొడ్డున ఉన్న చెరువులో గ్రామస్తులందరి ఆధ్వర్యంలో శ్రీగంగాపార్వతి సమేత రామలింగేశ్వరస్వామి, సీతారామ దేవస్థానాలు సంయుక్తంగా పోటీపోటీగా రెండు బల్లకట్లను ఏర్పాటు చేసి స్వామి వార్ల ఉత్సవ మూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరణ చేసి యువత జలవిహారం చేయిస్తారు. అలాగే జాలాది గ్రామంలోని హరహరదత్త క్షేత్రంలోని రుక్మిణీ సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి, గంగపార్వతి సమేత శ్రీచెన్నమల్లేశ్వరస్వామి ఆలయాల్లోనూ సంక్రాంతి పండుగ రోజున సమీపానే ఉన్న చెరువులో తెప్పోత్సవాన్ని బోటుపై ఏర్పాటు చేస్తారు. దశాబ్దాల నుంచి ఆనవాయితీగా ఆయా గ్రామపెద్దలు, ప్రజలు ఐకమత్యంగా నిర్వహించే ఈ జలపుష్కరిణి కార్యక్రమాల్లో స్థానికులే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు తమ కోర్కెలు నెరవేరాలని దీపాలను వదులుతారు. ఈ ఏడాది కూడా జలపుష్కరిణి కార్యక్రమం నిర్వహించేందుకు రెండు గ్రామాల ప్రజాలు సన్నాహాలు చేస్తున్నారు.



యడ్లపాడులో భోగి మంటలు వేసిన గ్రామస్తులు

ఆనాటి ఆస్నేహ.. ఆనంద గీతం...



చిలకలూరిపేటలో హాజరైన పూర్వ విద్యార్థులు



మాట్లాడుతున్న డీప్యూటీ ఈవో శేషుబాబు



రొంపిచర్లలో రామకృష్ణారెడ్డి దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

చిలకలూరిపేట: ఎస్‌సీవీఎస్ జూనియర్ కళాశాల, డీఆర్ఎన్ ఎస్‌సీవీఎస్ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన సభ సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి డీఆర్ఎన్ ఎస్‌సీవీఎస్ డిగ్రీ కళాశాల ప్రాంగణం వేదికగా మారింది.

రొంపిచర్లలో...

రొంపిచర్ల : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం పూర్వ విద్యార్థులు అపూర్వ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. హైస్కూల్‌లో అత్యధిక కాలం ఉపాధ్యాయులుగా పనిచేసి, ప్రస్తుతం ఈపూరు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూ ఈ నెల 31న పదవి విరమణ చేయుచున్న రామకృష్ణారెడ్డి, ఆయనతో పాటు స్కూల్‌లో పనిచేసిన ఉపాధ్యాయులకు సన్మానం కార్యక్రమం జరిగింది.

నాదెండ్ల: సంక్రాంతి పాడు జెడ్పీ హైస్కూల్లో సోమవారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం జరిగింది. కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు జానకీరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధిలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలన్నారు.

ఘనంగా గోదా కల్యాణం



యడ్లపాడు: మండలంలోని పలు వైష్ణవ ఆలయాల్లో సోమవారం ఘనంగా గోదా కల్యాణ మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. సొలస గ్రామంలోని వేంచేసి ఉన్న శ్రీభూసమేత రంగానాయక స్వామి ఆలయంలో వేకువ జామునే స్వామివారికి విశేష అలంకరణలు, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తిరుప్పావై పారాయణం, గోదా అమ్మవారికి సారె ఊరేగింపు, చేశారు. ఈ సందర్భంగా స్వామివారి సన్నిధిలో చిన్నారులకు భోగిపండ్ల స్నానం చేయించి ఆశీర్వదించారు. ఆలయ అర్చకులు పర్చూరి రామకృష్ణమా చార్యులు ఆధ్వర్యంలో గోదా రంగనాథుల కల్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం మకర సంక్రమణ సందర్భంగా గ్రామోత్సవం, స్వామివారికి పూజలు నిర్వహించి భక్తులు పలు రకాల ప్రసాదాలను పంపిణీ చేశారు. అలాగే వంకాయలపాడు గ్రామంలోని వేణుగోపాల స్వామి ఆలయంలోనూ గోదా కల్యాణ వేడుకల్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్ని కల్యాణ వేడుకల్లో భాగస్వామ్యమయ్యారు.

కనపర్రులో సంక్రాంతి వేడుకలు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరవిందబాబు

నాదెండ్ల: తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహిస్తారని నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు చెప్పారు. గత రెండురోజులుగా కనపర్రు గ్రామంలో నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఊరంతా కలిసి ఐకమత్యంగా సంక్రాంతి వేడుకలు నిర్వహించుకోవడం అభినందనీయం అన్నారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతలు అందజేశారు. చిన్నారుల నృత్య ప్రదర్శనలు అలరించాయి. యోగా గురువు గరికపాటి వెంకటేశ్వర్లు కృష్ణవేణి విద్యాసంస్థ నాతాని వెంకటేశ్వర్లు గ్రామస్తులు శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో వజ్జా సింగయ్య, జాగర్లమూడి రాము, జరుగుల శ్రీనివాసరావు, గుర్రం నాగపూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

సిరి బాలస్వామికి డాక్టరేట్



బాలస్వామికి డాక్టరేట్ ప్రధానం చేస్తున్న యూనివర్సిటీ ప్రతినిధులు

నరసరావుపేట: సిరి డెంటల్, తేజశ్రీ డెంటల్ హాస్పిటల్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ చొప్పా బాలస్వామికి అమెరికాకు చెందిన డే స్ప్రింగ్ టెక్నలాజికల్ యూనివర్సిటీ (హెచ్‌ఎస్‌ఎ యూనివర్సిటీ) సోషల్ సర్వీసు విభాగంలో గౌరవ డాక్టరేట్ అందజేశారు. గత శనివారం హైదరాబాదులోని యూనివర్సిటీ బ్రాంచ్‌లో తనకు డాక్టరేట్ అందజేసినట్లు బాలస్వామి పేర్కొన్నారు. సమాజానికి చేసిన కృషిని అభినందిస్తూ ఈ డాక్టరేట్‌ని బహూకరించారని తెలిపారు. కాగా, ఇప్పటికే ఎన్నో డీగ్రీలు సాధించి విద్యా సంపన్నుడైన బాలస్వామికి ఇదో మైలు రాయిగా భావిస్తున్నారు. ఎంఏఎం లా కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వీరబ్రహ్మంచౌదరి, హెచ్‌వోడీ కె.సుబ్బారావు, రిటైర్డు ఎంపీడీవోలు డి.వెంకటేశ్వరరావు, జె.వెంకటేశ్వర్లు, ప్రొఫెసర్ పూర్ణచంద్రరావు, రిటైర్డు కెనరా బ్యాంకు మేనేజర్ ఏ.శౌరయ్య, ఫాదర్ జోజయ్య, లా మిత్రులు ఎ.వెంకటపతిరెడ్డి, ఆంజనేయులు, రామిరెడ్డి, ఓ.రామకృష్ణచౌదరి, సయ్యద్ చిన్న సైదా అభినందనలు తెలియచేశారు.

అమెరికా న్యూరాలజీ వైద్యుడు రక్తదానం



రెడ్‌క్రాస్ బ్లడ్‌సెంటర్‌లో రక్తదానం చేస్తున్న నితీస్‌చంద్

నరసరావుపేట: స్థానిక లింగంగుంట్ల ప్రభుత్వ హాస్పిటల్‌లోని రెడ్‌క్రాస్ బ్లడ్ సెంటర్‌ను సోమవారం అమెరికాలోని నెబ్రాస్కా యూనివర్సిటీ మెడికల్ సెంటర్‌లో న్యూరాలజీ రెసిడెన్సీ చేస్తున్న డాక్టర్ కుర్రా నితిస్‌చంద్ తన భార్య డాక్టర్ గంఢ్రకోట నిఖిలతో కలిసి సందర్శించి రక్తదానం చేశారు. ఆయన నెబ్రాస్కాలోని అమెరికన్ రెడ్‌క్రాస్‌లో రెగ్యులర్ రక్తదాతగా ఉన్నారు. ఆయన భార్య డాక్టర్ నిఖిల ప్రస్తుతం అట్లాంటాలోని ఎమోరీ యూనివర్సిటీలో ప్రివెంటివ్ మెడిసిన్ ఫెలోషిప్ చేస్తున్నారు. ఆమె ఎమోరీలోనే ఫ్యామిలీ మెడిసిన్ పూర్తిచేశారు. పల్నాడు ప్రాంతంలో రక్తదానాల సంఖ్యను పెంచేందుకు ప్రత్యేకంగా ఇన్‌స్టాగామ్ పేజ్, ఇతర సోషల్ మీడియాలో పోస్టులు ప్రారంభించాలని నిర్ణయించినట్లు చైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. వైస్‌చైర్మన్ శరత్, కోశాధికారి సీప గంఢ్రకోట మురళీకృష్ణ, బ్లడ్ బ్యాంక్ సీఎంవో డాక్టర్ మురళీ హాజరయ్యారు.

సంక్రాంతి క్రీడా పోటీలు ఆరంభం



వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులు

యడ్లపాడు: క్రీడాపోటీలు గ్రామాల మధ్య మంచి సంబంధాలను ఏర్పరుస్తాయని యడ్లపాడు ఎస్ఐ వి.బాలకృష్ణ చెప్పారు. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) 45వ సంక్రాంతి క్రీడా సాంస్కృతిక పోటీలను ఎస్ఐ వి.బాలకృష్ణ సోమవారం ప్రారంభించారు. ముందుగా క్రికెట్ పోటీలకు హాజరైన క్రీడాకారుల్ని పరిచయం చేసుకుని ఎస్ఐ బ్యాటింగ్ చేసి పోటీల్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి సంబరాల్లో భాగంగా క్రీడా, సాంస్కృతిక పోటీల్ని ఏటా క్రమం తప్పకుండా నిర్వహించడం అభినందనీయమన్నారు.

ఏడాదంతా సంక్రాంతులు వెదజల్లాలి

చిలకలూరిపేట: సంక్రాంతిని పురస్కరించుకొని నియోజకవర్గ ప్రజలకు మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి విడదల రజిని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి అంటేనే రైతులు, పల్లెలు గుర్తుకువస్తాయని, పాడి పంటలతో రైతులు, అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ప్రతి ఇంటా సంతోషాలు వెల్లివిరియాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

వినుకొండ(నూజెండ్ల): వినుకొండ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు సంక్రాంతి పర్వదినం సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంక్రాంతి పర్వదినం ప్రతి ఒక్కరి జీవితంలో సిరిసంపదలు, ధనధాన్యాలతో నిండిపోవాలని, పండుగను ప్రశాంత వాతావరణంలో ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

నరసరావుపేట: నియోజకవర్గ ప్రజలకు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. రైతులు తాము పండించిన పంటను ఇంటికి తీసుకొచ్చుకుని సంతోషంగా జరుపుకునేదే ఈ సంక్రాంతి పండుగ అన్నారు. రైతులు, రైతుకూలీలు, విద్యార్థులు, వ్యాపారవేత్తలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాలు అందరూ సంతోషంగా, ఆనందంగా తమ కుటుంబంతో సంక్రాంతి పండగను నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. ఈ పండుగ మన సంస్కృతి, సాంప్రదాయాలు, మన కుటుంబ నేపథ్యానికి ప్రతికగా నిలుస్తుందని, ప్రతి ఒక్కరూ సంతోషంగా ఆనందంగా నిర్వహించుకోవాలని కోరారు.